ఈ పుస్తకం క్యాన్సర్ మరణాలు లేని ప్రపంచాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తుంది.



కాన్సర్ రహిత ప్రపంచాన్ని సృష్టిద్దాం...
కాన్సర్‌ని తరిమికొడదాం! నేను మీ
ఆవేదనలో పాలు పంచుకుంటాను. మీ వెంటే
వుంటాను. మీ వెన్నంటే వుంటాను
మోహన వంశీ



# క్యాన్సర్‌ని జయించండి

జీవితాన్ని జయించండి

## డా|| సి.హెచ్ మోహన్ వంశీ - విజయార్కె

మీరు ప్రేమించే వారికి, మిమ్మల్ని ప్రేమించే వారికి, క్యాన్సర్
ఎదురించి పోరాడుతోన్న వారికి, క్యాన్సర్‌ని ద్వేషించేవారికి చివరికి
మీరు ద్వేషించేవారికి, మిమ్మల్ని ద్వేషించేవారికి క్యాన్సర్ వేదనలు,
మరణాలు , వార్తలు లేని రోజును కోరుకునే వారికి
నిస్వార్థమైన ప్రేమతో మీరు ఇవ్వదగిన కానుక.



## రచయితగా, కాలమిస్టుగా, జర్నలిస్టుగా

## 37 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసంధర్భాన

## శుభాకాంక్షలు






# డాక్టర్ సిహెచ్. మోహన వంశీ గారూ..






ఎన్నో నిద్రలేని రాత్రులు .. నిద్ర పట్టని రాత్రులు .. నిద్ర పోనివ్వని రాత్రులు....

ఈ పుస్తకం మీ ముందుకు రావడానికి పట్టిన సమయం సంవత్సరం కాలం...

డాక్టర్ మోహన వంశీ గారు లేకపోతే ఈ పుస్తకం లేదు. క్యాన్సర్ అనే 'వికృత మృత్యువు' గురించి పుస్తకం రాయాలనే ఆలోచన వెనుక "ఒక అత్యంత ప్రాణ ప్రదమైన తోబట్టువును కోల్పోయిన విషాదం వుంది. ఈ పుస్తకం మొదట్లో నేను రాసిన 'చిరునవ్వు తో నిష్క్రమించింది" అన్న అధ్యాయంలోని పద్మక్క మరణం. ఈ పుస్తకం రాయాలన్న ఆలోచనకు నాంది పలికింది.

పాతకేళ్ళుగా మిత్రుడు.. మమ్మల్ని మా స్నేహన్నే కాదు సహధర్మ చారిణిని వదిలేసి క్యాన్సర్ కు బలైన సుప్రసిద్ద సెక్సాలజిస్ట్ డాక్టర్ కంభం పాటి స్వయం ప్రకాష్ మరణం మరింత బలంగా నాటుకుంది.

క్యాన్సర్ హాస్పిటల్స్ ముందు నిలబడ్డప్పుడు..క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ చేసకోవడానికి వచ్చి రిపోర్ట్స్ కోసం ఎదురు చూస్తూ, వాళ్ళు, పడే ఆందోళన గురించి ప్రత్యక్షంగా చూసాను.

క్యాన్సర్ పట్ల కనీసం అవగాహన లేని విద్యావంతులు కూడా వున్నారు.

అహారపు అలవాట్లు..తొలి దశలోనే గుర్తించడం తరచూ చెకప్ చేయించుకోవడం , మత్తు, మందులకు ..సిగరెట్టు గుట్కాలకు దూరంగా వుండడం వల్ల క్యాన్సర్ మన దగ్గరికే రాకుండా చూసుకోవచ్చు.

**క్యాన్సర్ తో మరణం అనివార్యం అని తెలిసినప్పుడు "అత్మస్థయిర్యాన్ని కోల్పోక..... చివరి వరకూ పోరాడుదాం..అనే మీ పోరాటపటిమ' మీ ఆయుష్షు' ని పొడిగించవచ్చు.**

ఈ పుస్తకాన్ని రాయడానికి నేను వైద్య నిపుణుడిని కాదు.

డాక్టర్ మోహన వంశీ గారు... క్యాన్సర్ బాధితుల కష్టాలు తెలిసివాడు.

రాత్రి ఏడున్నర, ఎనిమిది గంటల ప్రాంతంలో "ఆపరేషన్ థియేటర్ లో నుంచి బయటకు వచ్చి కూడా అదే చిరునవ్వు....ఓ పక్క పోన్స్...అంత బిజీలోనూ...మా మధ్య దాదాపు నలభై నిమిషాల సుదీర్ఘ సంభాషణ.

క్యాన్సర్ అవేర్ నెస్ గురించి పుస్తకం రాద్దామని.. క్యాన్సర్ వ్యక్తిత్వ వికాస పుస్తకంగా వుండాలని చెప్పినప్పుడు మోహన వంశీ గారు చెప్పిన ఒకే ఒక మాట "యస్ చేద్దాం"

**ఆ తర్వాత వారం రోజుల్లో దాదాపు అరున్నర గంటల పాటు చర్చలు..**

**చిరునవ్వు చెదరని సహనం..ఆయన చేతిరాత లానే (పుస్తకం కవర్ పేజీ మీద చూడండి) ఆయన వ్యక్తిత్వం అందంగా వుంటుంది. తన అనుభవాలు, చివరి క్షణాల్లో తన కళ్ళముందే తను ఆపరేషన్ చేసిన వ్యక్తికి, క్యాన్సర్ తిరిగి ఏటాక్ అయి చనిపోయినప్పుడు కలిగిన నొప్పి... పెయిన్..ఆయన చెమర్చిన కళ్ళు చెప్పాయి.**

ఈ పుస్తకం క్యాన్సర్ గురించి కనీస అవగాహన కలిగిస్తుంది.

మనలోని బలహీనతలు... కోపం, ద్వేషం, ఆందోళన, డిప్రెషన్..దురలవాట్లు..వీటినుంచి ఎలా బయటపడవచ్చో వివరించడం జరిగింది. ప్రతిక్షణాన్ని క్యాన్సర్ అవేర్‌నెస్ క్షణంగా క్యాన్సర్ అనే పదం వైద్య నిఘంటువు నుండి శాశ్వతంగా తొలగిపోవాలి.

ఈ క్రెడిట్ మోహన వంశీ గారిదే....

థాంక్యూ డాక్టర్ మోహన వంశీ గారూ....

ఈ పుస్తకం మీద మీ అభిప్రాయాలు నాకు తెలియజేయండి




మీ...
**విజయార్కె**
manrobocreations@gmail.com

**అభినందనలు....**



**S U M A N**

**సుమన్** (హీరో, సుప్రసిద్ధ సినీ నటులు)

**డాక్టర్ సిహెచ్. మోహన వంశీ గారికి....**
**విజయార్కె గారికి...**
**మేన్ రోబో క్రియేషన్స్ కి....**

## క్యాన్సర్....

ఈ పేరు వింటేనే ఒళ్ళు జలదరిస్తుంది. ఎందరో సినీ ప్రముఖులు ఈ వ్యాధి బారిన పడి మరణించారు. సామాన్యులు, ప్రముఖులు అన్న తేడా లేకుండా క్యాన్సర్‌తో మరణించారు.

క్యాన్సర్ గురించి సంపూర్ణ అవగాహన కలిగిస్తూ...తెలుగులో ఒక పుస్తకం రావడం గొప్ప విషయం, క్యాన్సర్ పై సామాన్యులకు సైతం సంపూర్ణ అవగాహన కలిగించాలన్న డాక్టర్ మోహన వంశీ గారి తపనకు అభినందనలు.

క్యాన్సర్ మీద వ్యక్తిత్వ వికాస రచనగా ఇది ఒక ప్రయోజనాత్మక ప్రయోగం.

విజయార్కె గారు గత ఇరవై యేళ్ళుగా నాకు మిత్రుడు నా జీవితంలో ఎదురైన చేదు అనుభవాన్ని "జైలు గోడలమధ్య హీరో సుమన్" పేరుతో ఇరవై సంవత్సరాల క్రితం ఆంధ్రభూమి వీక్లీలో రాసారు. ఆ సీరియల్ చదివి నా ఫీలింగ్స్‌ని, జరిగిన వాస్తవాన్ని తెలుసుకున్న లక్షలాది అభిమానులు వున్నారు.

**నిజాయితీతో కూడిన అక్షరం చాలా గొప్పది.**

ఈ ప్రయోగానికి శ్రీకారం చుట్టిన డాక్టర్ మోహన వంశీ గారిని, విజయార్కెగారిని.మేన్ రోబో క్రియేషన్స్‌ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

ఈ పుస్తకం క్యాన్సర్‌కు దూరంగా వుండాలని అనుకునే వారి దగ్గర తప్పక వుండవలసిన ఆరోగ్య నిఘంటువు.

ఈ పుస్తకంలోని క్యాన్సర్ అవేర్‌నెస్ గురించి నలుగురితో చర్చించండి. క్యాన్సర్ బాధితులకు మీరిచ్చే నైతికి స్థయిర్యం.

క్యాన్సర్ అవేర్ నెస్ కొందరిలోనైనా క్యాన్సర్ పట్ల అవేర్‌నెస్‌ని కలిగిస్తుంది. మీరు చదవండి...చదవలేని వారికి చెప్పండి. క్యాన్సర్‌ని జయించండి.

మీ

**సుమన్**

## క్యాన్సర్ అవేర్ నెస్...



భారత దేశంలో గొప్ప బీదా, విద్యావంతుడు నిరక్షరాస్యుడు అనే తేడా లేకుండా పెద్దలను పిన్నలను కభళిస్తున్న అనేక వ్యాధులలో ముఖ్యమైనది 'క్యాన్సర్'. 2010లో మనదేశంలో 5,50,000 ఈ వ్యాధి బారిన పడ్డారు. పొగాకు సంబంధిత 'క్యాన్సర్' బారిన పడ్డవారిలో 42% పరుషులు మరియు 18% స్త్రీలు, పురుషులలో సర్వసాధారణమైనది నోటి మరియు ఊపిరి తిత్తుల క్యాన్సర్‌గా తేల్చారు. పరిశోధనలు చేసిన ఇంటర్నేషనల్ ఏజేన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్‌ర్సకు చెందిన డాక్టర్ ప్రభాత్ ఝూ, గ్రామీణ పట్టణ ప్రాంత ఆడవాళ్ళలో కడుపు, రొమ్ము సర్వైకల్ క్యాన్సర్‌తో మరణించే వారి సంఖ్య 41% గా వారు తేల్చారు.

*–విసురజ*




# క్యాన్సర్‌ని జయించండి

...జీవితాన్ని జయించండి

by
**Dr. Ch. Mohana Vamsy**
& **Vijayarke**
manrobocreations@gmail.com

Second Edition : Editing June 2014

Rs : **100/-**

*Cover page Concept :*
Manrobo Creations

*Cover page Design:*
odela, Sri Ram

DTP : Odela

*Copies Available at :*
www. avkf .org / books
Vishalandra Book House All Braches
and
Manrobo Creations
Entertainments & Media Works
manrobocreations@gmail.com
www.manrobo.net

*Printed at :*

karshak printers, Hyd.

# నేను మీ వెంటే వుంటాను... మీ వెన్నంటే వుంటాను

క్యాన్సర్ ఒక ప్రమాదకరమైన మృత్యువు...నా దగ్గరికి వచ్చే ప్రతీ వ్యక్తి సంతోషంతో, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వెళ్ళాలని కోరుకుంటాను. క్యాన్సర్ పట్ల ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగించాలన్న విజయార్కె గారి తనపన నన్ను ఆలోచింపజేసింది.

ఒక డాక్టర్‌గా ఈ వ్యాధి పట్ల అందరికీ అవగాహన కలిగించాలనే ప్రయత్నం.. - తాపత్రయం... రచయితగా, జర్నలిస్ట్‌గా, వ్యక్తిత్వ వికాస రచయితగా సుపరిచితులు అయిన విజయార్కె గారు... క్యాన్సర్ మీద ఒక వ్యక్తిత్వ వికాస పుస్తకం రాద్దాం అనగానే సంతోషించాను.

కేవలం క్యాన్సర్‌కు సంబంధించిన వివరాలే కాకుండా క్యాన్సర్‌ని జయించడానికి దోహదపడే వ్యక్తిత్వ వికాస ఆధ్యాయాలు కలిపి ఈ పుస్తకానికి కొత్త రూపం కలిగించారు.

ఒక వ్యక్తికి 'క్యాన్సర్ నిర్ధారణ' చేయవలసి వచ్చినప్పుడు ఎంతో బాధవేస్తుంది. ఆపరేషన్ సక్సెస్ అయ్యాక తిరిగి క్యాన్సర్ గురై ఆ వ్యక్తి మరణించినప్పుడు ఆ రోజంతా చెప్పలేని బాధ.

ఈ పుస్తకం ద్వారా ఒక విషయం చెప్పాలని అనుకుంటున్నాను.

ఈ పుస్తకం "మీకు క్యాన్సర్ పట్ల ఒక అవగాహన కలిపిస్తుంది. క్యాన్సర్‌ని ఎలా ఎదురించవచ్చో చెబుతుంది. మీ తోటి వారికి క్యాన్సర్ గురించి అవగాహన కలిగించండి. తెలిసిన క్యాన్సర్ బాధితులకు ధైర్యం చెప్పండి. ఒక్కరొక్కరు ఈ అవేర్ నెస్‌ను ప్రచారం చేయండి. ప్రతీ క్షణాన్ని క్యాన్సర్ అవేర్ నెస్ క్షణంగా ప్రకటించండి. ఒక డాక్టర్‌గా, మీ ఆత్మీయుడిగా ..నేను ఒమేగా హాస్పిటల్స్ మీ వెన్నంటే వుంటాం. మీ వెంటే వుంటాం.

ఈ పుస్తకం మీ హెల్త్ లైబ్రరీలో వుండాలి...... ఈ పుస్తకాన్ని మీ ఆత్మీయులకు కానుకగా ఇవ్వండి...

మీ మోహన వంశీ


JANUARY 5

1/1/98

గడిచిన సంవత్సరంతో పాటు
గడచిన పాత సంవత్సర జ్ఞాపకాలు, నా వెన్నంటే
వచ్చాయి ఈ కొత్త సంవత్సరానికి
పాత సంవత్సరానికి [illegible] వీడ్కోలు చెప్తూ
నన్ను బ్రతికించి పదిలంగా కొత్త సంవత్సరానికి
అందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ...
నన్ను పదిలంగా అందుకున్న కొత్త
సంవత్సరానికి స్వాగతం చెప్తూ.....
ఈ సంవత్సరానికి కూడా కృతజ్ఞతలు తెలిపే
అవకాశం రావాలని [illegible] నాకోసం [illegible]
అందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ...

*(పద్మక్క డైరీలోని ఒక పేజీ... చి...వ...రి... పే...జీ....)*

## క్యాన్సర్ అవేర్ నెస్

# కోపం...నవ్వు భావోద్వేగాలు..



ఒక మనిషి ప్రేమించినప్పుడు, నిజమైన సంతోషాన్ని అనుభవిస్తున్నప్పుడు మీ మొహంలో కనిపించే కాంతిని గమనించండి. మనస్ఫూర్తిగా నవ్వండి. మీ భావోద్వేగాలకు పాజిటివ్ థింకింగ్‌కు అనుసంధానించండి. కోపాన్ని నటించండి. ప్రదర్శించకండి. విపరీతమైన ఒత్తిడి. కోపం, ద్వేషం లాంటి క్యాన్సర్‌కు దారి తీయవచ్చు. మీ ఆనారోగ్యానికి దారితీయవచ్చు.

# నెలలో ఒకరోజు యాభై రూపాయల ఖర్చు...ఆత్మసంతృప్తి!

మీరు వీకెండ్స్ ఎలా స్పెండ్ చేస్తారు.. ఆదివారాలు ఏం చేస్తారు.

సినిమాలకు, పార్క్‌లకు , స్నేహితుల ఇళ్ళకు లేదా మీకున్న వ్యసనాలకు, అలవాట్లకు ఆ సమయాన్ని కేటాయిస్తారు.

నెలలో ఒక్కరోజు లేదా రెండు నెలలకు ఒకసారి మీకు ధ్గగరో వున్న క్యాన్సర్ హాస్పిటల్‌కు వెళ్ళండి.

అక్కడ వున్న క్యాన్సర్ బాధితులను కలవండి.. మిమ్మల్ని మీరు పరిచయం చేసుకోండి.. వాళ్ళకు ధైర్యం చెప్పండి. మీ ఆర్థిక పరిస్థితిని బట్టి వాళ్ళకు వ్యక్తిత్వ పుస్తకాలు లేదా ఇతర ఆధ్యాత్మిక గ్రంథాలు భగవద్గీత లాంటివి కానుకగా ఇవ్వొచ్చు పళ్లు తీసుకు వెళ్ళవచ్చు. లేదా ఒక పరామర్శ....

కుటుంబసమేతంగా మీరు వారిని పరామర్శిస్తుంటే. ఆ దృశ్యం ఎంత బావుంటుంది. క్యాన్సర్ బాధితులకు ఎంత ఊరటగా దైర్యంగా వుంటుంది.

మీకు తెలిసిన క్యాన్సర్‌ని ఎదురించి పోరాడి, గెలిచిన వారి గురించి చెప్పండి..

అలా కనీసం సంవత్సరంలో రెండు సార్లు అయినా చేసి చూడండి. క్యాన్సర్ రోగుల అడ్రస్ సంపాదించండి. మీ వంతు బాధ్యతాగ వంద మందికి పోస్ట్‌కార్డు రాయండి. కేవలం యాభైరూపాల ఖర్చు

***మిమ్మల్ని మీరు పరిచయం చేసుకుంటూ...***

*మిత్రమా...*

త్వరలో క్యాన్సర్‌ని జయిస్తారు. సంపూర్ణ ఆరోగ్యంగావుంటారు. మీరు కోలుకుని మా ఇంటికి భోజనానికి రండి. మీ వెంట మా కుటుంబం వుంది. ఇలాంటి మంచిమాటలు నాలుగురాయండి. వాళ్లెవరో మీకు తెలియకపోవచ్చు.

కానీ మీ వుత్తరం వాళ్ళకు కొండంత ధైర్యాన్ని ఇస్తుంది.

మీ సమీపంలో లేదా మీకు తెలిసిన బంధువులు, మిత్రులు , లేదా వారికి తెలిసిన వారు ఎవరైనా క్యాన్సర్ బారిన పడితే , వారికి మీ హార్థిక చేయూతనివ్వనిడి, గడ్డిపోచలైనా పది కలిస్తే బలమైన తాడు అవుతుంది.

# ప్రారంభానికి ముందు...



*దేవుడు మనుష్యులను సృష్టించాడు. ఆ మనుష్యులను అర్థాంతరంగా తీసుకువెళ్ళడానికి మృత్యువును సృష్టించాడు. ఆ మృత్యువు క్యాన్సర్‌ను సృష్టించింది. క్యాన్సర్ మనుష్యుల మధ్య అనుబంధాలను , ఆనందాలను హరించి విషాదాన్ని మిగిల్చింది. దేవుడు పశ్చాత్తాపపడి డాక్టర్‌ని సృష్టించాడు.*

*డాక్టర్ సిహెచ్.మోహన వంశీ*
*విజయార్కె*

**పద్మక్క...మహా ప్రస్థానం**

## చిరునవ్వుతో నిష్క్రమించింది..జీవితాన్ని జయించింది.

**పద్మక్క డైరీలో రాసుకున్న ఒకే ఒక పేజీ...**

**పంథొమ్మిది వందల తొంభై ఎనిమిది. 01-01-1998.**

**గడిచిన సంవత్సరంతో పాటు గడిచిన పాత సంవత్సర జ్ఞాపకాలు,**

**నా వెన్నంటి...వచ్చాయి ఈ కొత్త సంవత్సరానికి**

**పాత సంవత్సరానికి....విచారంతో వీడ్కోలు చెప్పనా...**

**నన్ను బ్రతికించి, పదిలంగా**

**కొత్త సంవత్సరాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలుపనా...**

**నన్ను పదిలంగా అందుకున్న కొత్త సంవత్సరానికి**

**స్వాగతం చెబుతూ...**

**ఈ సంవత్సరానికి కూడా కృతజ్ఞతలు తెలిపే**

**అవకాశం రావాలని, ఒక్క పేజీ నాకోసం మిగులుతుందని...**

**అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ....!**

**డైరీ రాస్తే జ్ఞాపకాలు తవ్వినట్లవుతుంది.**

**అందుకే రాసిన ఒక పేజీని చింపేసి ఆపేస్తున్నాను.**

**కన్నీటి చెమ్మ సాక్షిగా....**

❖❖❖

***(11-09-1999 చిరునవ్వుతో నిష్క్రమించింది. మరణం ముందు తలెత్తుకు నిలబడింది. తుదిశ్వాసను, చిరునవ్వుకు అంకితం ఇచ్చింది.)***

పద్మక్క మరణం గురించి రాయాలని అనుకోలేదు. ఆమె జ్ఞాపకాలను గుండె గదుల్లో నుంచి పెకిలించాలని అనుకోలేదు. ఎక్కడో లోపం, కనుకొలకుల కొలనులో ప్రశాంతంగా ఉన్న పద్మక్క జ్ఞాపకాన్ని కన్నీటిబొట్లు బయటకు పంపించాలని అనుకోలేదు.

కానీ ఈ పుస్తకానికి ఆమె జ్ఞాపకం...ఓ కదిలించే అనుభవం...ఆలోచింపజేసే భావోద్వేగ ఆవిష్కారం...అవుతుందని...ఈ పుస్తకానికి సంపూర్ణత్వం వస్తుందని విషాదాన్ని జ్ఞాపకాల కావ్యంతో చిలికే సాహసం చేసాను. జీవితాన్ని జయించడమంటే...చిరునవ్వుతో మృత్యువును ఆహ్వానించే స్థితప్రజ్ఞత కలిగి ఉండడం కూడా...అని పద్మక్క విషయంలో నేను తెలుసుకున్నాను.

నాకూ, తనకు కేవలం పద్దెనిమిది నెలల తేడా...కలిసి పెరిగాం..కలిసి కొట్టుకున్నాం.. కలిసి నవ్వుకున్నాం...అన్నింట్లోను కలిసి వున్న పద్మక్క మమ్మల్ని ఎవ్వర్నీ కలవనీయకుండా, ఒంటరిగా నిష్క్రమించింది.

# క్యా...న్స...ర్

ఒక భయంకరమైన, విషాదకరమైన విస్ఫోటానికి, విధ్వంస రచనకూ సరైన పేరు. నిమిషానికి ఎనిమిది మంది ఈ క్యాన్సర్ బారినపడి మరణిస్తున్నారు. విషయం తెలిసినప్పుడు మనసు చెమ్మగిల్లుతుంది. అదే క్యాన్సర్ పద్మక్కను అక్కున చేర్చుకుందని తెలిసినప్పుడు గుండె పగల్లేదు....కన్నీళ్ళు వర్షించలేదు...వేదన చుట్టుముట్టలేదు. వీటి వేటిని పట్టించుకోలేని బ్లాం...క్...నె...స్.

కీమో థెరపీ, రేడియో థెరపీ చేసినపుడు... నడుము కిందుగా వుండే పొడవాటి, లావుపాటి జడ...విద్యుత్తరంగాల వేడిలో చిట్లి...మాడిపోయినప్పుడు...వెంట్రుకలు లేని ఆ తలను చూసినప్పుడు అందమైన తెల్లటిమొహం పాలిపోయినప్పుడు...గుక్కెడు నీళ్ళు తాగడం కూడా కష్టమైనప్పుడు...అన్నం తినడం కాదు, తాగడం చేయాలన్న మాట డాక్టర్లు చెప్పినప్పుడు... సైన్స్ తెలిసిన తాను...తన మరణాన్ని డాక్టర్లు డిక్లేర్ చేస్తున్నప్పుడు... ఇచ్చోటనే... అన్నట్టు తన మరణం సమీపిస్తుందని తెలిసినప్పుడూ...

చెక్కు చెదరని చిరునవ్వు...సడలిపోని స్థయిర్యం...డైరీలో చివరిసారిగా రాసుకున్న, అక్షరాలు...ఆమె శరీరంలో ఉన్న అక్షరాలన్నీ కనుకొలకుల నుంచి జారిపడి ఆత్మార్పణ చేసుకోవడం ఇష్టం లేక, అక్షరాలుగా, డైరీలోని కాగితంపై ఒలికినట్టు మనసు నెవరో విషాదంతో కెలికినట్టు...

వందల మంది విద్యార్థులకు పాఠాలను, అందమైన కథలుగా, చెప్పిన ఉపాధ్యాయిని... లర్నర్స్‌ల్యాండ్ విద్యాసంస్థల్లోనే "పద్మామేడమ్" అని ఓరుగల్లు అంతా పిలుచుకునే గొప్పవ్యక్తి. స్కూల్లో స్టాఫ్‌తో నా వెనగ్గా నా గురించి చెప్పే పద్మక్క, నేనున్నంత వరకూ కామ్‌గా ఉండి, నేను వెళ్ళిపోయాక, "వాడెవడో తెలుసా! మా తమ్ముడు...విజయార్కె...రైటర్...ఈ వారం స్వాతిలో కథ రాసింది వాడే...జర్నలిస్ట్... నాలా వాడు పాఠాలు చెప్పగలడు కానీ, వాడిలా నేను కథలు రాయలేను" అని మురిసిపోయినప్పుడు, పద్మక్కలో ఆ ఆనందాన్ని చూడ్డానికి వారానికో కథ రాయాలనిపించేది.

ఆమె హాస్పిటల్‌లో బెడ్‌మీద ఉన్నప్పుడు కూడా ఆమెలో మరణభయం లేదు. మమ్మల్ని విడిచి వెళ్ళిపోతున్నామనే బాధ తప్ప. డాక్టర్లు క్యాన్సర్ కన్‌ఫర్మ్ చేసినప్పుడు మరణాన్ని డిక్లేర్ చేసినప్పుడు అంతా సానుభూతి చూపిస్తున్నప్పుడు...తనే అందరికి

ధైర్యం చెప్పేది.

ఎన్నో జ్ఞాపకాలు...చిన్నప్పటి జ్ఞాపకాలు...అప్పట్లో నాకు 'టీ' అంటే విపరీతమైన యిష్టం. అందరికీ ఉదయం ఓ కప్పు ఛాయ్ రేషన్. పద్మక్కకు రెండు పైసలు ఇచ్చి (అప్పట్లో పైసా, రెండు, మూడు, అయిదు, పది, ఇరవై, పావలా, నాణేలు ఉండేవి) టీ కొనుక్కునేవాడిని. ఎప్పుడో టీమీద వ్యామోహం పోయింది.

ఈ విషయాలు అన్నీ ఇక్కడ రాయడానికి కారణం...అనుబంధాలు...చిన్నప్పటి జ్ఞాపకాలు..! అన్నాతమ్ముళ్ళు, అక్కాతమ్ముళ్ళు...ఆస్తుల కోసం కోర్టులకు వెళ్ళడం, గొడవలు పడ్డం చూసే దౌర్భాగ్య పరిస్థితుల్లో ఉన్నాం. గుండెతడిని గుర్తు చేసే జ్ఞాపకాలు మీ పిల్లలకు అలవాటు చేయండి. ఆ అలవాట్లు మీతోనే మొదలు పెట్టండి. అని చెప్పడం కోసమే...!

తెల్లవారితే తన బ్రతుకు తెల్లవారుతుందని...అందరూ తనతో మాట్లాడవచ్చుని, అవే చివరి మాటలు అని చెప్పినప్పుడు...నేను మాత్రం మాట్లాడలేదు. అసలు ఆ పరిసర ప్రాంతాల్లో లేను. తనను మంచు పలక మీద పడుకోబెట్టినప్పుడు...ఆ రాత్రి...అందరూ ఏడ్చి సొమ్మసిల్లి పడిపోయినప్పుడు...తల దగ్గర కూచోని పద్మక్క రాసిన డైరీ తిరగేసి ఒకే ఒక పేజిలో రాసిన చివరి మాటను..నిష్క్రమణ వాంగ్మూలాన్ని చదివి నేను ఆ క్షణం అక్కడే ఆమె పార్థివదేహం ముందు కూచోని రాసుకున్న అక్షరాలు.

ఆ దేవుడికే
తన మీద తనకు నమ్మకం లేక,
శక్తి లేక, మనసురాక, అసలతను దేవుడే కాదుగనుక...
నిన్ను, నిష్కర్షగా మా నుంచి దూరం చేసాడు.
అందుకే,
ఆ దేవుణ్ని నేనెప్పుడో బహిష్కరించాను.
నీ శరీరమనే పదార్థం
మంటల్లో కాలిపోయినా....
నీ మనసు తాలుకు ఆర్ద్రత పరిమళం
కన్నీళ్లుగా మిగిలి...
మా కనుకొలనుల్లో నిలిచే ఉంటుంది.

ఆ క్షణం నా ఫీలింగ్స్‌ని అలా రాసాను. చిన్నప్పట్నుంచి తాను నాతో ఓ పందెం కాసేది. నీకెందుకురా...ఎంత కొట్టినా ఏడ్పురాదు? అంటూ. (ఆడుకునేప్పుడు పద్మక్కతో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Cancerni+Jayinchandi**

* * *